# స్వప్న వీధి

శ్రీ జనమంచి రామకృష్ణ

ఇన్ని కష్టాలుపడి ప్రేమవాహినినుండి ఈది, ఈది తుదకు గట్టుచేరుకున్నాను. అంతయు శూన్యముద్రాంకితము! ఏకాకినై హృదయార్పితమగు జీవికొరకై, ఈ విశాల జగత్తునంతటా వెదకాను. నాది వ్యర్థాన్వేషణము! కాని...

ఊహూం! నిన్నుమాత్రము మరచిపోలేను జానూ! గతజీవితము మరచి, జీవితము సాగించే ప్రకృతికాదు నాది. నా గతించిన జీవితము, అనుక్షణము ఇప్పటికీకూడ, నీడ వలె వెన్నంటి నాపై దాడివెడలుచున్నది. భవిష్యత్తుకూడ ఎదుర్కొను చుందునేమో! ఇప్పటికే నీలివర్ణముచెందిన నా జీవితపథము నీ పవిత్ర ప్రణయమై త్రికాంతివలన సూర్యంపశ్య యగుచున్నది. కాని ప్రణయ పర్యవసానము .....................స్వప్న సహాయకారి!

నన్నిటుల పరీక్షించుటయేల? నిజముగ, ఒక్కొక సమయాన, నీవుపెట్టువ్యథ భరింపరానిదైనప్పుడు, ఈ నిరర్థకపు బ్రతుకుని నీచముగ నిందించుకుంటాను. నిన్ను తలచుకొన్న చాలు—ప్రతినాళమునందలి రుధిర బిందువు నీకోసమై నీకౌగిలింత కోసమై దాహార్తి అగును. పగడాల పెదిమెలమీద చిందులు చిందులు త్రొక్కే ఆ చిరునగవు కెరటాల కిచ్చునంత చనువైన నా కీయకూడదూ?

నిన్ను, నీమాట, నీ ఆటలు నీ బింకము తలచుకొనినంతనే కన్నీటిలో కరిగిపోతున్నాను. మృదుమధుర కోమలమైన నీదేహాలతను వాడిపోనీకుండగ తాకనీ! నా ప్రేమమయీ! నీవిటుల, జీవకళికను రగుల్కొల్పి అనిశము కారణములేని బాధపెట్టుట నీకు భావ్యమా? ఎంతకాల మీ వృంతహీన పుష్పజీవితము గడుపుట! ఈ ఎద వదించి రోదిస్తూంది. కారణము—మధురతమమైన ఏకైక జీవన సుధగ్రోలిన దివసజ్ఞప్తియే! మన పాఠశాల రజతోత్సవ దినమున మన మభినయించిన నాటకము మరపురాకున్నది. అది చిరుత ప్రాయపు జీవితము నాయిక పాత్రదాల్చి వెర్రిగ, జాలిగ నా వెనువెంటపడి ప్రేమ భిక్షుకై దోసిలొగ్గితివి! కాని ఇప్పుడు....!!! నన్ను ప్రణయక్షుభితుని జేసి, ఈ నా సర్వస్వమును క్షీణింపచేయుచున్నావు. అప్పటి సుకుమార హృదయము కెరడువారినదా?

ఏండ్లు గడచినకొలది సిగ్గు తెరల జీరాడుదానవై, తల్లిదండ్రుల భ్రమకు గురివై, నాకు మరణసమానమగు ఎడబాటుగొలిపి మరియొకప్రియుని జేరితివి. భ్రమరమువలె, నీ అధరపుష్పపు మదిరమ్ముగ్రోల్చి, ప్రమత్తుని జేసిన, ఈ నాపెదములు తనుకంపచే, దంత క్షోభలోపడి రక్తము చిమ్ముచున్నవి; ఏల గొల్పితివి నాకీవ్యథ! నీవు నాఅశ్రురాశిపై తెప్పవోలె తేలిపోవుచున్నావు.

అది ఒకానొక స్వప్నదివసము. కలహాంతరితవలె ప్రాంగణాన, మదాలసదృష్టులతో అలవోకతోనున్న హృదయమును అదిమిపట్టుకొని, నాకై ఎదురుచూచుచుంటివి. ఈ

భగ్నహృదయుడు, దాపునయున్న పులిన ముపై కూర్చొని, విరహగీతికలను పాడు కొంటూన్న సమయాన, ఒక పిల్లవాడు వా కడకేతెంచి, వ్రేలుతోచూపుచు "రమ్మం టున్నా"దని చెప్పినాడు. ఉత్తభ్రమ యేమో నని, చాలసేపు, ఆ కుఱ్ఱవాని మోమును తిలకించుచు, నీ ముఖవర్చస్సు వానిమోమున గోచరించగనే, నిన్ను చూచినట్లుగ, చిన్న నాటి నీ అందముచూచినట్లుగ, పరమానంద భరితుడనై పిల్లవానిని ఎత్తికొని, నీవైపు నడకసాగించితిని.

అప్పుడే రైలుకూసి వంతెన ఎకి నది. ఎంతమందికో, ఎడబాటు కల్గించుటకై ఈ పృథ్విపై దాపురించిన — దనుకుంటాను. ఇటుల ఆలోచనయందు ఉండగ హెచ్చరి కతో రైలువైపు చూపుచు 'వెళ్లినా'రని హాసితవదనము నాకు చూపితివి. కారు మొయిలు ఒక్కొక సమయాన చంద్రుని దాచునప్పుడు పృథ్వి పడెడు బాధవలె, నా కంతవరకు హృదయమున నిమిడియున్న బాధను ఆ హాసితదృక్కులతో పారద్రోలి నావు.

నీ సంసార తాపత్రయమును గూర్చి నా సందిళులలో శయనించి కనుకొనలు చమ ర్చుచు చెప్పుచున్నావు. నీభర్త నిన్ను చేర నివ్వక పరస్త్రీని నీ కట్టెచుట...! స్త్రీ! సహ జముగ పడెడు తీవ్రవేదనను నాకు నీవు చెప్పుచున్నప్పుడు 'స్త్రీ బానిసకాదు. హృద యముకలది. స్వతంత్రముకలది' అని ధిక్క రించి నీవు నీభర్తను ఎదుర్కొనినప్పుడు, నీ భర్త యమబాధలు, నిన్ను...అబ్బా' అవి, వినినతోడనే నా హృదయమావేశ పూరిత మైనది. నీకనులలోని, తీరని పిపాసతోకూడిన జాలితనము చూడగనే లోలోన కుమిలిపోతిని. ఇంకను ఏమేమియో చెప్పబోవుచున్నావు. అంతలో, గాలివానవలన, గోడమీాది పఠము క్రిందపడి మెలకువ కల్గించినది. 'గుభాలు'న లేచి చూతునుగదా! నీపఠము!! నా కుట్టి! ఎంతేనా విలపించాను. అంతకుపూర్వమే, స్వప్నవీధిలో నాహస్తడోలికయందుంటివి. తుదకు ఆ ఆనందముకూడ అనుభవించనీయ కుండగ ప్రకృతికూడ నాపై దాడివెడలినది. అమరులుకూడ ఈర్ష్యతోచూచిన ఆనిశీథము ఈ ఎడదను కెక్కిరిస్తూన్నది! జ్ఞప్తి కల్గునా?

అది నిశీథము. పర్యంకముపై మీా రిద్దరూ శయనించియున్నారు. దీపకళిక మినుకుమినుకుమంటూ, ఓర్వలేనితనముతో చూచుచున్నది. అతను, బసలిపోయిన వస్త్రా లంకృతుడు. వెనుతిరిగి, గాఢ సుషుప్తిలో నున్నాడు. నీవు నాసవ్వడి కనిపట్టి, ఉన్మా దినివలె, పర్యంతముపై దొర్లుచున్నావు. ప్రియునివైపు 'పదేపదే' ఏదో, ఎడతెగని యాలోచనతో చూచు చున్నావు. ప్రియుడు నిశ్చలముగనున్నాడని తెలిసి, నిశ్చయముతో జీరాడుచూన్న చీరను పైకెత్తిపట్టుకొని నలగి కమ్మతావులను చిమ్ముచున్న పుష్పమాలను సరిచేసికొనుచు, గదినుండి తరలి నావైపు వచ్చితివి. బయట 'బారు'మనే చీకటిలంతయు నిశ్శబ్దము. తారకలు విరహము పట్టలేక కౌముదికొరకై అన్వేషణము సాగించుచూ పృథ్విమీాదకేతెంచినట్లుగ, మిణుగురులు పొదలమాటున తిరుగుచున్నవి. గభీరజనిత ఆలింగనమున మనమిద్దరము లీనమైనరేయి: నాజీవితమున కొక కుసుమము.

(22-వ పుట తరువాయి)

అవతల రేపెప్పుడైనా చూద్దాం" అని ఇంతా కటి అమ్మాయిని పిలిచారు. మేఘానికోసరం చాతకపక్షిలా నేనూ ఆతట్టేచూస్తూవుంటిని. మా తాతగారంటే అపుడు నాకెంతో ఇష్టం కలిగింది.

ఆమె వచ్చింది.

"అమ్మాయీ! సూరపరాజు శ్రీరాములుగారు వచ్చిపోయ్యారని చెప్పమ్మా! రేపువచ్చి చూస్తా." "అలాగేనండి" అని లోపలికివెళ్ళింది. నేను అయిష్టంగా కాళ్ళు ఈడ్చుకొని తిరిగి తిరిగిచూస్తూ త్రోవగుర్తు పెట్టుకొని మనసు ఆ యువతిపైకి వెళ్తూవుంటే ఆ సౌందర్యచిత్రాన్ని తలుస్తూ తాతగారు చెప్పిందాని కల్లా అర్థజబాబులిస్తూ తర్లి వెళ్ళాను.

అప్పట్నుంచి మొదలిడింది.

ఆ అమ్మాయి ఇంటి ఎదురుగా ఓ పోస్టాఫీసువుంది. ప్రక్కనే ఓ టెన్నిస్‌క్లబ్ కూడాను. దినం ఆవీధికి రహదారి వేశాను. ఆ టెన్నిస్‌క్లబ్‌కి మెంబర్‌నయ్యాను. మఱి ఆ అడ్రస్‌కు బుక్‌పోస్టులూ అప్లికేషన్ ఫారాలూ తెప్పిస్తూ ప్రతిదినం డ్యూటీచేసే పోస్టుప్యూనులకన్నా రెగులర్‌గా పోస్టుఆఫీసులో హాజర్‌అవడం పరిపాటిఅయింది. ఇంకేం. ఎలాగో ఓ లాగు చూపులూ మాపులూ కలిసాయ్. ఇద్దరం ఒకళ్లొకళ్ళని పెండ్లిచేసుకోవడానికి నిశ్చయించామ్.

నే నీమాటని మా నాన్నతో అమ్మతో చెప్పాను. మానాన్న ఎగిరారు నాపయిన. 'ఓరి అపాత్రుడా!' అంటూ ఆడిపోశారు. నేనుచచ్చిపోయ్యానేమో అన్నట్లు అందరూ ఏడ్పులు, రాద్ధాంతాలూ అన్నీ చేశారు.

అయితే నేనుమాత్రం వాళ్ళకి లొంగలేదు. అప్పుడు "సరే. వాడికి ఇష్టం వచ్చిందానినే చేసుకోనీ. ఇంక ఎంతచెప్పినా ఉపయోగం లేదు" అని మా తాతగారు నన్నుచూచి "ఒరేయ్! ఉద్యోగం మాట ఏమిచెప్తావురా!" అన్నారు.

నేను తలవంచుకొన్నా.

పెండ్లి ముహూర్తం నిశ్చయమయింది. నేను ఆనంద ప్రపంచంలో తనుడనయి ఉండినాను. మావాళ్ళు ఏం అట్టే అందరూ రాలేదు. మా అత్తావాళ్ళు ఎవరూ రాలేదు. నా కావిచారం ఏమాత్రం లేకుండాపోయింది.

అయింది. వివాహం అయిపోయింది. మా అన్న నాదగ్గఱికివచ్చాడు.

"'ఒరేయ్! నీపంతం నెగ్గిందటరా! బలే అఖండుడివిరా నువ్వు!"

"అవును. మఱి అన్నయ్యా! ఇష్టంవచ్చిన పిల్లని చేసుకోవాలికాని లేకపోతే ఏదో వాళ్ళు వాగ్దానంచేశారని ఒప్పుకోడమే!"

మా అన్నయ్య ఫక్కుమనినవ్వడం మొదలుపెట్టాడుఆపుకోలేకుండా. నాకుఆశ్చర్యమయింది ఏంరా ఇలా నవ్వుతున్నాడేఅని.

"నీవు పెండ్లిచేసుకొన్న ఆవిడ ఎవరనుకొన్నావు! మన అత్తకూతురు జానకిరా!" అని చెప్పలేక చెప్పలేక ఆఖరుకి చెప్పాడు.

నేను నిర్ఘాంతపొయ్యాను మాట లేకుండాను.

ముసలాయన ఎంతవాడూ! ఎంతటి సామర్థ్యం! అంటూ ఆయన ప్రతిభకు ఆశ్చర్యపడ్డాను.

మీరు చెప్పండి! మా తాత అసామాన్యుడు కదూ!